# అనుకోకుండా

స్వాతి కుమారి బండ్లమూడి



**మ్యూజింగ్:** అనుకోకుండా (5)

**రచన:** స్వాతి కుమారి బండ్లమూడి

ప్రచురణ: కినిగె పత్రిక http://patrika.kinige.com

కాలం: జులై 2014

శాశ్వత లింకు : http://patrika.kinige.com/?p=2944

©Author.

**What can you do with this document?**

Read it!
Store this PDF on your device.
Share the link with your friends
Share this PDF with your friends via personal communication (e.g. email)
Take printouts for personal use

**What is not allowed by Owner of this document?**
Editing the document. No page to be removed or added.
Distributing to public (instead kindly share the link to Kinige given above)

# అనుకోకుండా (5)

ఏదైనా సరే, మొదలు పెట్టేప్పుడు ఎందుకో తెలీదు కదా?

ఆకాశం ఎర్రగా ఉందనే అబద్ధంతో కలుస్తాం. భూమ్మీద కొంచం చోటైనా దొరకని వాస్తవాన్ని కలవరిస్తాం. పాటలు వీస్తే తోటల్ని తగలబెట్టాలని తెలుసుకోకుండానే బతికేస్తాం.

★

మెట్లదాకా వెళ్ళి మంచినీళ్ల వంకతో వెనక్కొస్తావు. గొంతు వరకూ వచ్చిన దుఃఖాన్ని గది లోపలికి తోస్తాను. ఎండిన పూరేకలు పుస్తకంలోంచి జారి పడతాయని చదవటం మానేస్తాను.

పగడాలు పూసలుగా, కెంపులు రాళ్ళుగా మన చుట్టూ ఒక సాయంత్రం పుట్టడాన్ని చూశాం. ఒక జపనీ హైకూని వలుచుకుని మన అక్షరాలు రాగాల్ని రేపడమూ విన్నాం.

గాలి నిలిచిపోయి ఏనాటివో మాటలు గలగలమంటే – ఇక కావల్సిందేం లేదని రెప్పలు తెరుచుకున్నాం.

★

టీ లో అల్లం రసం మరుగుతూనే ఉంది. ఆటో పొగలో సూర్యాస్తమయం ఆగిపోయింది. టికెట్టు వెనక రాసిన చిల్లర ఇవ్వకుండానే బస్సు కదిలిపోయింది.

"మళ్ళీ ఎప్పుడు?" అంటే "ఇక చాలు" అనే అర్థం కాస్త ఆలస్యంగా తెలిసింది.

★

For Latest Telugu Books - Visit now:
Kinige.com